GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : గురువారం- మార్చి, 07-2024 పేజీలు : 3

# అండర్ వాటర్ మెట్రోను ప్రారంభించిన ప్రధాని మోడీ

**టీ మీడియా, మార్చి 6,కోల్ కతా :**



కోల్ కతాలో నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి అండర్ వాటర్ టన్నెల్ ను ప్రధాని బుధవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అందులో ప్రయాణించారు. ఈ మెట్రో నీటి అడుగున నిర్మించిన సొరంగం గుడా ప్రయాణం చేస్తుంది. దీనిని హుగ్లీ నది అడుగున భాగంలో.. భారీ సొరంగం ఏర్పాటు చేసి నిర్మించారు. ఈ అండర్ వాటర్ మెట్రో నిర్మాణానికి.. దాదాపు రూ. 120 కోట్ల ఖర్చుతో నిర్మించారు. కోల్‌కతా ఈస్ట్ %--% వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా.. 10.8 కి.మీ. భూగర్భంలో ఉంటుంది. ఇందులో హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కి.మీ.ల మేర ఉన్న లైనులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. . అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది.

## రైతు నేస్తంతో

# రైతుల సమస్యలు పరిష్కారం

- రాష్ట్ర వ్యాపీత రైతు వేదికలు సమనవ్యం
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 6, హైద్రాబాద్ :**
రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొనే సమస్యలు తెలుసుకుని వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించడానికి వీలుగా రైతు నేస్తం కార్యక్రమం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. కరువొచ్చినా, కష్టమొచ్చినా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలను అనుసంధానం చేస్తూ వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం తన నివాసం నుంచి ప్రారంభించారు.
ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ శ్రీ రఘునందనరావు, డైరెక్టర్ శ్రీ గోపి, రైతు సంఘాల ప్రతినిధులు శ్రీ సుంకెట అన్వేష్ రెడ్డి, శ్రీ నల్లమల వెంకటేశ్వర రావు, శ్రీ వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు ఇందులో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ విధానంతో అనుసంధానం చేసే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మకంగా తొలి విడత 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ. 97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సదుపాయం వీలుకల్పిస్తుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు వ్యవసాయ రంగంలో అధునాతన మెలకువలను వారికి అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు.
ప్రతి సీజన్‌లో రైతులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు.
రాష్ట్రంలో ఎదురవుతున్న కరవు పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కోవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి, మిర్చీ పంటలకే పరిమితం కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని, రైతులందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల





బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు రైతు బీమా పథకంతో పాటు పంటల బీమా పని చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.


## తిరుమల వెళ్ళి వస్తుండగా

# ఘోర ప్రమాదం..

### ఐదుగురు దుర్మరణం..

-మృతులంతా హైదరాబాదీ వాసులు

**టి మీడియా, మార్చి 6,నంద్యాల:**



ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టింది. ఈఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా హైదరాబాద్ చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అతి వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.కారులో ఉన్న వారందరినీ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులుగా గుర్తించారు పోలీసులు. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు తిరుమల దర్శనానికి వెళ్ళి వస్తున్నట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు రవీందర్, లక్ష్మితోపాటు వారి కొడుకు బాల కిరణ్ కోడలు కావ్య శ్రీ, అశోక్ అనే వ్యక్తిగా గుర్తించారు. ఫిబ్రవరి 19న బాల కిరణ్‌తో కావ్య శ్రీ వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో శ్రీవారి దర్శనం చేసుకుని తిరిగి వస్తున్నారు. 10 రోజుల్లోనే నవ దంపతుల మృతి పట్ల కుటుంబసభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

# అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తా

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం పద్మావతి గార్డెన్లో జరిగిన జిల్లెల చిన్నారెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా జిల్లెల చిన్నారెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణ ప్రజలు, చిన్నారెడ్డి ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్న తరువాత భారీ ఎత్తున ర్యాలీతోనా వనపర్తి లోని పట్టణ ప్రజలను పురవీధుల గుండా ఆయన ర్యాలీ కొనసాగింది.అనంతరం నాగారం గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చిన్నారెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తనకు టికెట్ ఇవ్వకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ప్రణాళిక సంఘం నియమిస్తూ ప్రజావాణి కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రతినిధిగా మరొక బాధ్యతను అప్పజెప్పిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధి తన లక్ష్యంగా నిజాయితీగా పనిచేస్తున్నానని ఈ సందర్భంగా చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఎవ్వరిని ఆరోపణలు చేసినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. దాదాపు రెండు గంటలు జరిగిన చిన్నారెడ్డి ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నది, ఒక సీనియర్ మంత్రిగా ఎమ్మెల్యేగా మచ్చలేని నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం దృష్టిలో తన పేరు ఉన్నట్లు కూడా ఆయన స్పష్టంగా పేర్కొన్నారు, ఎవ్వరెన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడ్డ కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లో నాలుగు గ్యారెంటీలు పూర్తి చేసినట్టు చెప్పారు, మిగతా గ్యారెంటీ పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని అందులో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. ఈనెల 15 తారీకు లోపల ప్రతి రైతుకు రైతుబంధు డబ్బులు జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలను తప్పకుండా చేస్తామని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వనపర్తి పట్టణంలో రాజానగరం 12వ వార్డు నుండి రొట్టెల సత్యం విద్య కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు సమక్షంలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, 12 వ వార్డు సింగిల్ విండో డైరెక్టర్ సి సంజీవ్ సాగర్, 12 వ వార్డు అధ్యక్షులు జి రామకృష్ణ కార్యకర్తలు బాలిరెడ్డి నాగిరెడ్డి, డి రాములు, యూత్ అధ్యక్షులు వంశీ, మదన్, రాములు, నారాయణ పాల్గొన్నారు.

# శివరాత్రికు రాజన్న ఆలయం ముస్తాబు

**టి మీడియా, మార్చి 6,రాజన్న సరిసిల్ల, :**
వేములవాడ రాజరాజేశ్వరీ స్వామి వారి ఆలయాన్ని.. దక్షిణ కాశీగా పిలుస్తారు.. ఈ ఆలయానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది.. ఈ ఆలయాన్ని దర్శించుకుంటే%ెూ% కోరిన కోర్కెలు తీరుతాయని భక్తల నమ్మకం.. దీంతో.. ఎన్ని కష్టాలు ఎదురైనా%ెూ% స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతున్నారు.. మహాశివరాత్రి రోజు దర్శించుకోవడానికి.. భక్తులు%ెూ% ఎంతో ఉత్సహాం చూపుతున్నారు. మహాశివరాత్రి వేళ రాజన్న సన్నిధిలో జాగరం చేసేందుకు భక్తులు రెండు రోజుల ముందు నుంచే వేములవాడకు బారులు తీరుతున్నారు. ఎటు చూసినా.. ఓం నమో శివాయ: అంటూ.. భక్తులు కదులుతున్నారు..రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరీ ఆలయంలో మూడు రోజుల పాటు మహా శివరాత్రి ఉత్సహాలు ఘనంగా జరుగుతాయి..ఈ నెల 8 న శివ రాత్రి వేడుకకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయానికి%ెూ% తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీష్ ఘడ్ రాష్ట్రాల నుంచీ భక్తులు తరలివస్తున్నారు.. శివరాత్రి పర్వదినం రోజు.. 4 లక్షల మంది వరకు భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తరుపున%ెూ% సీఎం రేవంత్ రెడ్డి.. పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు..టీటీడీ తరుపునా కూడా అధికారులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఇప్పటికే ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి యేటా భక్తుల సంఖ్య పెరుగుతునే ఉంది.. కానీ.. ఆశించిన స్థాయి లో అభివృద్ధి జరగడం లేదని భక్తులు వాపోతున్నారు.ఈ ఆలయ చరిత్ర వివిధ రకాలుగా ఉంది.. నరేంద్రుడు.. కొలనులో స్నానం ఆచరిస్తుండగా%ెూ% శివలింగం లభించిందని.. చరిత్రకారులు చెబుతున్నారు. ఆ శివలింగానికి పూజలు నిర్వహించారని, ఆనాటిదే ఈ శివలింగం అని చెబుతారు. ఇప్పుడున్న మూల విరాట్టు అదేనని పుస్తకాల్లో రాసి ఉంది.. ఈ పురాతన గ్రామం పశ్చిమ చాళుక్యుల కాలం నుంచీ ఉన్నదని, పురాతత్వ ఆధారాల ద్వారా తెలుస్తుంది. పశ్చిమ చాళుక్యులు నిర్మించిన రాజరాజేశ్వరస్వా ఆలయం.. మరింత ప్రసిద్ధి చెందిందని.. పురాణాలు చెబుతున్నాయి.. సిద్దులు కూడా ప్రతి రోజూ ఈ ఆలయంలో పూజలు నిర్వహించేవారని చరిత్ర ఆధారాల ద్వారా తెలుస్తుంది. దీనిని బట్టి ఈ ఆలయం అత్యంత పురాతనమైనదిగా భక్తుల విశ్వాసం. ఈ పురాతన ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఎంతో ఆసక్తిని చూపుతున్నారు.






# బెంగాలీ మహిళలకు అవమానం

- ప్రధాని మోదీ

**టీ మీడియా, మార్చి 6, బరాసత్:**
పశ్చిమ బెంగాల్‌లోని నార్త్ 24 పార్గనాస్‌లో ఉన్న బరాసత్‌లో బుధవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. టీఎంసీ ప్రభుత్వ హయాంలో.. ఈ నేల మహిళలు వేధింపులకు గురైనట్లు ఆయన ఆరోపించారు. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘటన సిగ్గుచేటు అని, స్థానిక టీఎంసీ సర్కారు మీ బాధలను పట్టించుకోవడం లేదన్నారు. సందేశ్‌ఖాలీలో అకృత్యాలకు పాల్పడిన వ్యక్తిని టీఎంసీ రక్షిస్తోందని విమర్శించారు. ఈ కేసులో హైకోర్టు, సుప్రీంకోర్టు నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు పడ్డాయన్నారు. టీఎంసీ నేతలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. టీఎంసీకి తమ నేతల పట్ల పూర్తి విశ్వాసం ఉందని, కానీ బెంగాల్ మహిళల పట్ల లేదని ఆయన అన్నారు. సందేశ్‌ఖాలీలో జరిగిన ఘటన యావత్ రాష్ట్రాన్ని కుదిపేయనున్నట్లు ఆయన చెప్పారు.మరో వైపు మోదీ సభ కోసం సందేశ్‌ఖాలీ మహిళలతో వెళ్తున్న బస్సులను స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. సెక్యూర్టీ ప్రోటోకాల్ వల్ల వాహనాలను నిలిపివేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. బిశ్వ బంగ్లా గేటు వద్ద తొలుత బస్సులను ఆపేశారని, ఆ తర్వాత ఎయిర్‌పోర్టు గేట్ 1 వద్ద ఆపారని ఆ రాష్ట్ర బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రధాని మోదీ ర్యాలీకి వెళ్లకుండా తమను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు.



# వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేసిన సిఎం జగన్

**టీ మీడియా, మార్చి 6,ప్రకాశం :**
వెలిగొండ ప్రాజెక్టును సిఎం జగన్ జాతికి అంకితం చేశారు. ముఖ్యమంత్రి జగన్ బుధవారం ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పొడవైన వెలిగొండ సొరంగాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యాయి. మొదట దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లికి వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొని పైలాన్ ను జగన్ అవిష్కరించారు. అనంతరం వెలిగొండ ప్రాజెక్టును, రెండో టెన్నెల్ ను పరిశీలించారు. ఆ తరువాత పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ ను సిఎం జగన్ జాతికి అంకితం చేశారు.

# క్రికెట్ నెట్ ప్రాక్టీస్ ను ప్రారంభించిన ఐటీడీఏ పీవో



**టీ మీడియా, మార్చి 6, చింతూరు :**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 3.5 లక్షల వ్యయంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన క్రికెట్ ప్రాక్టీస్ నెట్ కోర్టును బుధవారం ఐటీడీఏ పీవో కావూరి చైతన్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధాన ద్వారం నుండి లోపలి వరకు విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘనంగా ఆహ్వానం పలికారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ముల నృత్యాలతో మధ్య పి ఓ ఓ ఎస్ డి జమాల్ ఖాన్ లను ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం లాంగ్ జంప్ కోర్టును విద్యార్థులతో కట్ చేయించి ప్రారంభించారు. క్రికెట్ ప్రాక్టీస్ రెండో భాగాన్ని చింతూరు ఎంపీపీ కమల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించడం జరిగింది. తదుపరి ఐటీడీఏ పీవో చైతన్య, ఓ ఎస్ డి మహేశ్వర్ రెడ్డి క్రికెట్ బౌలింగ్ బ్యాటింగ్ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదికపై జెకె సిటీ ట్రస్ట్ అధ్యక్షులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆటలు ఆడుతూ పాఠాలు నేర్చుకుంటూ పైకి ఎదగాలని ఆటలు ఆరోగ్యాన్ని ఇస్తే గురువులు నేర్పే విద్య మంచి జీవితాన్ని ఇస్తాయన్నారు. మంచి పనులకు దైవం ఎప్పుడు తోడుగా ఉంటుందని చెడు వ్యసనాలను విడనాడి మంచి మార్గం వైపు పయనించాలన్నారు. కులాలు లేవు మతాలు అనే తారతమ్యాలు లేకుండా అందరూ ఒక తల్లి బిడ్డల్లా కలిసిమెలిసి ఉండాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. సెల్ఫోన్ వాడకం నేడు యువతలో చెడు భావాలను రేకెత్తించేలా ఉన్నాయని వాటితో మంచి మార్గాలను ఎంచుకునేలా వాటిని వినియోగించుకోవాలన్నారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు దూరం కాకుండా ఇటువంటి క్రీడా ప్రాంతాల్లో యువకులు దృష్టి పెట్టి శ్రద్ధతో క్రీడల్లో రాణిస్తే క్రీడాకోటాల్లో కూడా మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. చింతూరు క్రికెట్ యూత్ అసోసియేషన్ యువకులు క్రికెట్ ప్రాక్టీస్ కోర్టు కావాలని కోరిన వెంటనే తాను ముందుండి ఖర్చుకు వెనుకాడకుండా సహకారం అందించడం జరిగిందని మంచి మనసుతో యువకులు కోరిన ఒక మంచి పనికి తాను చేసిన ఈ సాయం చాలా మంచిదని ఇటువంటి వాటికి తాను ఎప్పుడు సహాయం చేసేందుకు ముందు ఉంటానన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కొరకు వంట పాత్రలు కావాలని కోరిన వెంటనే 40 వేల రూపాయల వ్యయంతో వాటిని ఏర్పాటు చేసి అందించామన్నారు. అదేవిధంగా దశాబ్దాల కాలం నుండి పాటుపడిన పాఠశాల ఆవరణంలో ఉన్న శిథిలావస్థ భవనానికి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పాఠశాల సిబ్బంది యువకులు కోరిన మేరకు తాను వెంటనే గ్రంథాలయ నిర్మాణాన్ని చేపడతామన్నారు. వైఎస్ ఎంపిపి చిన్ని మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఎంతోకాలంగా తనకు పరిచయం ఉన్న వ్యక్తి అని తాను ఎందరినో రోగులను ఆయన వద్దకు పంపి అతను ఇచ్చిన ఆయుర్వేద మందులతో వ్యాధులు నయమైనాయని సహాయం చేసే గుణం అతనిలో ఉందని 2022 లో నాలుగు మండలాల్లో సంభవించిన వరదలకు గురైన నిర్వాసిత కుటుంబాలకు ఆయన నిత్యాసరాలు అందించి ఎంతో సహాయపడ్డారని తెలిపారు. అనంతరం పలువురు ప్రముఖులు జమాల్ ఖాన్ గారి సేవలను కొని ఆడారు. తదుపరి చింతూరు క్రికెట్ అసోసియేషన్ యూత్, పాఠశాల సిబ్బంది జమాల్ ఖాన్ను శాలువాతో సన్మానించి మెమొంటోను అందించి ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ కనబరిచి అనేక మెడల్సు సాధించిన స్థానిక కస్తూరిబా విద్యార్థిని మధు చందన. కోచ్ గంగాధర్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు, ఎంఈఓ లక్ష్మీనారాయణ, సీఐ గజేంద్ర కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్, టి.డి.పి మండల అధ్యక్షుడు ఇ ల్లా చిన్నారెడ్డి, ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఫారుక్ ఖాన్, కుంట క్రికెట్ అధ్యక్షులు ఉమా రెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్యామల సుబ్బయ్య, జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎం డి, ఇమ్రాన్ ఖాన్, ట్రస్ట్ ఇన్చార్జి సుభాని, సిబ్బంది శేఖర్, క్రికెట్ యూత్ సభ్యులు రియాజ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపు

- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

**టీ మీడియా, మార్చి 6, పశ్చిమ బెంగాల్ :** లోక్‌సభ ఎన్నికలకు ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వేతనాలు పెంచారు. ఏప్రిల్ 1 నుంచి అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు పెరిగిన వేతనాలు అమల్లోకి వస్తాయి. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు నెలకు రూ. 750 చొప్పున పెంచామని సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు రూ. 8250 నుంచి రూ. 9000కు పెరగ్గా, ఆశా వర్కర్ల వేతనాలు రూ. 6500కు పెరిగాయి. ఆశా వర్కర్లు కష్టపడి పనిచేస్తారని, సంక్లిష్ట సమయాల్లో వారు తమకు అండగా నిలిచారని సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. వారి వేతనాలను ఏప్రిల్ నుంచి రూ. 750 పెంచుతున్నామని ప్రకటించడం తనకు సంతోషం కలిగిస్తోందని ఆమె వెల్లడించారు.



